గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఆర్.సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. బి.శివ శంకర్ రావు

రిట్ పిటిషన్ నెం.36/2015

ఉత్తర్వు:(గౌరవ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి ద్వారా వెలువరించబడినది)

పిటిషనర్ శాఖ లైసెన్స్ ను రద్దు చేస్తూ అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా, మూడో ప్రతివాది 20.12.2014న జారీ చేసిన నోటీసు చట్ట విరుద్ధమని, నిరంకుశ చర్యతో కూడుకుని యున్నదని సవాలు చేస్తూ పిటిషనర్ ఈ రిట్ పిటిషన్ దాఖలు చేశాడు.

2. నాలుగో ప్రతివాది డోర్ నంబరు.14/6, కొత్త డోర్ నంబరు.08-03-132, అశ్వరావు పేట రోడ్డు, జి.పి. సెంటర్, జంగారెడ్డి గూడెం, పశ్చిమగోదావరి జిల్లాలో, షాపు యజమాని.సదరు షాపులో పిటిషనర్ కిరాయిదారుగా పాదరక్షలు వగైరాల వ్యాపార శాఖా కార్యాలయం నడిపిస్తున్నాడు. అతను ఏపి.విలువ ఆధారిత పన్ను చట్టం, 2005 (వ్యాట్) మరియు కేంద్రీయం అమ్మకం పన్ను చట్టం, 1956 (సెంట్రల్ సేల్స్ టాక్స్ యాక్ట్, 1956) ఏర్పాటు ప్రకారం రిజిస్టర్డ్ డీలర్. పిటిషనర్ లైసెన్స్/రిజిస్ట్రేషన్ పునరుద్ధరించ వద్దని రెండో రెస్పాండెంటు- కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసరుకి నాలుగో రెస్పాండెంటు నివేదన పత్రం సమర్పించాడు. రెండో రెస్పాండెంటు ఆ నివేదన పత్రం పరిశీలించకపోవడంతో నాలుగో రెస్పాండెంటు ఈ కోర్టులో డబ్ల్యు.పి. నంబరు.20729/2014 దాఖలు చేయగా ఈ కోర్టు కేసు యోగ్యతల్లోకి వెళ్లకుండా, 18-11-2014న కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసరు, ఏలూరు సదరు నివేదన పత్రం పరిశీలించి తగిన ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా ఆదేశించిరి. సదరు

ఆదేశాలననుసరించి, విషయ ప్రాంగణంలో వ్యాపారం నిర్వహించడానికి లేకుండా పిటిషనర్ లైసెన్సు రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి.దీన్ని సవాలు చేస్తూ పిటిషనరు ప్రస్తుత రిట్ పిటిషన్ దాఖలు చేశాడు.

3. పిటిషనర్ తరపున విద్యావంతుడైన న్యాయవాదితో పాటుగా కమర్షియల్ ట్యాక్సెస్ తరపున విద్యావంతుడైన ప్రత్యేక స్టాండింగ్ కౌన్సిల్ (స్థాయి న్యాయవాది) మరియు నాలుగో రెస్పాండెంటు తరపున విద్యావంతుడైన న్యాయవాది యస్.యస్.రెడ్డి వాదనలు విన్నాము. కోర్టు ముందున్న రికార్డులను పరిశీలించాము.

4. సవాలు చేసిన 20-12-2014 తేదీ నోటీసు పరిశీలించిన మీదట తెలిసిందేమిటంటే సదరు ఉత్తర్వులు ఈ కోర్టు ఆదేశాన్నానుసరించి, డబ్ల్యు.పి.నంబరు.20729/2014లో 18.11.2014న పిటిషనర్ లైసెన్స్, నివేదిక పత్రం పరిశీలించిన మీదట, రద్దు చేయాల్సిందిగా వెలువడిన ఉత్తర్వులననుసరించి జారీ చేయబడింది. డబ్ల్యు.పి. నంబరు.20729/2014లో 18.11.2014న జారీ చేయబడిన ఉత్తర్వులలో స్పష్టంగా వివరించబడినదేమిటంటే నాలుగో రెస్పాండెంటు నివేదిక పత్రం పరిశీలించి తగిన ఉత్తర్వుల జారీ చేయవలసిందిగా కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్, ఏలూరును ఆదేశించబడింది.కాని అందులో పిటిషనర్ రిజిస్ట్రేషన్ను కౌన్సిల్ చేయడంలాంటి నిర్ధిష్టమైన ఆదేశము ఏమిలేదు. అంతా గాక, సవాలు చేయబడిన ఉత్తర్వులలో పిటిషనర్ రిజిస్ట్రేషన్ రద్దు చేయడానికి స్వతంత్ర కారణలేవీ పేర్కొనబడలేదు.

5. ఈ దృష్ట్యా, మూడో రెస్పాండెంటు నిర్ధిష్ట కారణమంటూ ఏదీ పేర్కొన కుండా, రిట్ పిటిషన్ నెంబరు.20729/2014 తేదీ.18.11.2014 నాటి ఉత్తర్వులలో కోర్టు జారీ చేసిన ఆదేశాలను దురన్వయం చేసుకొని సవాలు చేయబడిన ఉత్తర్వులు జారీ చేసినందు వల్ల సవాలు చేసిన 20.12.2014 తేది ఉత్తర్వులు రద్దు చేయడం సముచితమని భావిస్తూ

నాలుగో రెస్పాండెంటు దాఖలు చేసిన నివేదన పత్రాని రెండో ప్రతివాది అర్హతలకు అనుగుణంగా పరిశీలించి పిటిషనర్ అభ్యంతరాలను కూడా పరిగణనలోకి తీసుకుని సముచిత ఉత్తర్వులు చట్ట పరిధిలో వీలయినంత త్వరలో, సాధ్యమైనంత వరకు ఈ ఉత్తర్వులు అందిన తేది నుంచి రెండు నెలలలోపు జారీ చేయవలసిందిగా రెండో ప్రతివాదిని ఆదేశించడమైనది.2 వ ప్రతివాది యొక్క లైసెన్స్/రిజిస్ట్రేషన్ను దాని స్వంత యోగ్యతలపై రద్దు చేయాలని మరియు తగిన ఉత్తర్వులను జారీ చేయాలని కోరుతూ 4 వ ప్రతివాదికి చేసిన నివేదనను పరిగణనలోకి తీసుకుంటారని మరియు డబ్ల్యు.పి.నంబరు.20729/2014, 18.11.2014.న జారీ చేసిన ఉత్తర్వులు ఇంకా ప్రస్తుత ఉత్తర్వులలో నిర్దేశించిన అభిప్రాయాల ప్రభావానికి లోను కాకుండా ఉత్తర్వులు వెలువరించాలని స్పష్ట పర్చడమైనది.

6. పైన ఉదహరించిన ఆదేశాలను లోబడి, ఈ రిట్ పిటిషన్ పరిష్కరించ డమైనది. ఫలితంగా, వివిధ పిటిషనులు ఏమైనా మిగిలి ఉంటే వాటిని ముగించడమైనది. ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

న్యాయమూర్తి, ఆర్. సుభాష్ రెడ్డి

న్యాయమూర్తి ,డా. బి. శివ శంకర రావు

తేదీ.24.03.2015